ప్రజాశక్తి

సోమవారం 24 ఫిబ్రవరి 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

బడ్జెట్‌లో జిల్లాకు కేటాయింపులు దక్కేనా?

నేటి నుంచి శాసనసభ సమావేశాలు - సిద్ధమైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమా వేశాల్లో 2025-26 ఆర్థిక సంవత్స రానికి బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రెండో సారి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయింపులపై ప్రజా ప్రతినిధులు, ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. గత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ ఆలస్యంగా ప్రవేశపెట్టడం, జిల్లాకు తగిన కేటాయింపులు జరగలేదు. కేటాయించిన నిధులు కూడా ఖర్చుపెట్టని పరిస్థితి నెలకొంది. తొలుత ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో సాధారణ నిధులు తప్ప జిల్లాకు ఎటువంటి కేటాయింపులు దక్కలేదు. తరువాత నవంబరు లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టినా నిధుల కేటాయింపులు అరకొరగానే జరిగాయి. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో .జిల్లాకు కీలకమైన, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు కూడా తగిన నిధులు ఇవ్వలేదు. తాజా బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు వస్తాయని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలకు ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై మోక్షం లభిస్తుందా లేదా అన్న అంశం చర్చనీయాంశంగా మారింది. వరికపూడిశల, గుంటూరు ఛానల్, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి,గుంటూరు నగరపాలక సంస్థలో అభివృద్ధి పనుల జాప్యం, యూజిడి, మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు, పాఠశాల దుస్థితి,ఉపాధ్యాయులు కొరత, పాఠశాలల విలీనం నిర్ణయాల వల్ల ఏర్పడిన ఇబ్బందులు, డిఎస్‌సి నోటిఫికేషన్లు, నల్లమడ డ్రైన్ ఆధునీకీకరణ, రహదారుల అభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు తదితర అంశాలపై బడ్జెట్ సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారనేదీ చర్చనీయాంశంగా మారింది. పల్నాడు జిల్లాలో వరికపూడి శెల ఎత్తిపోతల పథకానికి ఇప్పటికే పలు మార్లు శంకుస్థాపన జరిగినా ఇంత వరకు నిధులు కేటాయింపు జరగలేదు. తాజాగా గోదావరి, బనక చర్ల ప్రాజెక్టుతో వరికపూడి శెలను ముడిపెట్టి దీనిని పక్కన పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం ఇంత వరకు స్పష్టత ఇవ్వలేదు. గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు పనులు ఇంత వరకు ప్రారంభంకాలేదు. భూ సేకరణకు కూడా నిధులు కేటాయింపు లేకపోవడం వల్ల ఈ పనులన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. 2015లో రూ.390 కోట్లతో రూపొందించిన అంచనాలు తాజాగా రూ.508 కోట్లతో తిరిగి మరోసారి డిపిఆర్ తయారు చేయాలని నిర్ణయించారు. నిధుల కేటాయింపులు లేకపోవడం వల్ల ఈ పనులు ఇంత వరకు మొదలు కాలేదు. గుంటూరు నగరంలో యూజిడి పనులు నిలిచిపోయి ఐదున్నర ఏళ్లు గడచిపోయాయి. రూ.930 కోట్లతో చేపట్టిన పనులు 50 శాతం పూర్తయ్యాయి.మిగతా 50 శాతం పనులు పూర్తి చేయడానికి తాజాగామళ్లీ అంచనాలు రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. యూజిడికి నిధులు వస్తాయా లేదా అన్న అంశం

2 లో

ఏసీ కాలేజ పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

గ్రూప్-2 మెయిన్స్ ప్రశాంతం

85.37 శాతం హాజరు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఆదివారం ఎపిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 11 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. రోస్టర్ అంశంపై ఆందోళనల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సాధారణ పోలీసులతోపాటు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలకు 85.37 శాతం హాజరు నమోదు అయ్యింది. ఉదయం జరిగిన పేపర్-1 పరీక్షకు 9277 మంది అభ్యర్థులకుగాను 7927 మంది హాజరయ్యారు. 1350 మంది గైర్హాజరు కాగా 85.45 శాతం హాజరు నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం జరిగిన పేపర్2 పరీక్షలకు 7920 మంది హాజరు కాగా 1357 మంది గైర్హాజరు కాగా 85.37 శాతం హాజరు నమోదు అయ్యింది. జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజి పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష జరుగుతున్న హాలును స్వయంగా పరిశీలించారు. అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

5 జిల్లాల పరిధిలో అమరావతి ఒఆర్ఆర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం ఐదు జిల్లాల పరిధిలో 189.9 కిలో మీటర్ల మేరకు ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పరిధిలో ఈ రహదారి నిర్మాణం జరగనుంది. మొత్తం 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. త్వరలోనే భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వనుంది. మార్గ మధ్యలో రెండు భారీ బ్రిడ్జిలు 78 అండర్ పాస్‌లు, 65 వంతెనలు నిర్మించనున్నారు. అమరావతి నగరంతో పాటు రింగ్ రోడ్ కూడా సమాంతరంగా నిర్మించేందుకు అవసరమైన పనులన్నీ చకచకా సాగుతున్నాయి. ఓఆర్ఆర్ వెళ్లే ఐదు జిల్లాల్లో భూసేకరణకు ప్రభుత్వం అధికారులను నియమించింది. ఎన్టీఆర్, కష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో ఈ రింగ్ రోడ్ నిర్మాణం కోసం జాయింట్ కలెక్టర్లను భూ సేకరణ అధికారులుగా నియమించారు. మూడు ఎలైన్‌మెంట్లను జాతీయ రహదారుల అధారిటీ ఆఫ్ ఇండియా సిద్ధం చేసిన తరువాత ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఎలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పుచేర్పులు, లింక్‌రోడ్ల ఎలైన్‌మెంట్‌ల ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత వాటిని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు పంపిస్తారు. అక్కడ తుది ఆమోదం తెలుపుతారు. ఓఆర్ఆర్ భూసేకరణకు సర్వే నంబర్ల వారీగా నోటిఫికేషన్ జారీచేస్తారు. 21 రోజులు గడువిచ్చి అభ్యంతరాలు తెలిపిన వారితో జేసీలు సమావేశాలు నిర్వహించి పరిష్కరిస్తారు. అదే టైమ్ లో క్షేత్రస్థాయిలో జాయింట్ మెజర్‌మెంట్ సర్వే చేసి పెగ్ మార్కింగ్ వేస్తారు. భూసేకరణ జరుగుతుండగానే 3డీ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అంటే ఆయా సర్వే నంబర్లలో భూములు కేంద్రం అధీనంలోకి వెళ్లినట్లవుతుంది. భూసేకరణ నిధులు ఎన్‌హెచ్ఏఐ అందజేస్తే భూమికి సంబంధించిన యజమానులకు ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తారు. తర్వాత నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ఇవన్నీ ఆరేడు నెలల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత నిర్మాణం ప్రారంభం కానుంది.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ అభివద్ధి ఎలా ఉపయోగపడిందో అమరావతి అభివద్ధికి కూడా ఈ రింగ్ రోడ్ ఉపయోగపడుతుందని అధికారులు, రియల్టర్లు అంచనా వేస్తున్నారు. .

కృష్ణా,గుంటూరు జిల్లాల అభివృద్ధికి కృషి

- తనపై వ్యక్తిగత దుష్ప్రచారం తగదు - ఓటర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది

- పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గుంటూరు ఛానల్ విస్తరణ, వరికెపూడిశెల, కృష్ణా జిల్లాలోని ఏకొండూరు కిడ్నీ బాధితుల సమస్యలు, కట్లేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే వివిధ రంగాలలో ఉన్న పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, 11వ వేతన సవరణలో న్యాయం జరగలేదని, 12వ వేతన సవరణ కమిషన్ ఇంత వరకూ నియమించలేదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రూ.22వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో దాదాపు 1.40 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, నవంబర్‌లోగా పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత లేదన్నారు. రెండు లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని, 70 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారన్నారు. గతంలో ఆప్కాస్ వల్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కొద్దిపాటి భద్రతైనా ఉందని, ఇప్పుడు ఆప్కాస్‌ను రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను మానుకోవాలన్నారు. 1.40 లక్షల మంది అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు ఇతర రంగాల స్కీమ్ వర్కర్లకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. రెండు జిల్లాలో విస్తృత ప్రచారం చేశామని, ఓటర్ల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రూప్-2 మెయిన్స్ నిర్వహణపై విలేకరుల అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రభుత్వం చర్చలు జరుపుతున్నామని ముందు రోజు చెబుతూ వచ్చిందని, కానీ పరీక్ష నిర్వహించారన్నారు. రోస్టర్ అమలు చేయకుండా పరీక్ష నిర్వహించటం సరికాదన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గత

2 లో

వాహన కాలపరిమితి డ్రాఫ్ట్‌పై లారీ ఓనర్స్ లేఖ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాహన కాలపరిమితి కుదిస్తూ కేంద్రం జారీచేసిన ముసాయిదా నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 12 సంవత్సరాల కన్నా పాత వాహనాలపై ఆంక్షలు విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 7న జారీచేసిన డ్రాఫ్ట్ పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శికి లేఖ పంపినట్లు అధ్యక్షులు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ తెలిపారు. దేశవ్యాప్తంగా స్వయం ఉపాధి పొందుతున్న డ్రైవర్లు ఈ డ్రాఫ్ట్ నిబంధనల వల్ల జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇది రవాణా రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, పాత వాహనాలపై ఆంక్షలు విధించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ, ఇతర ముఖ్య సేవలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారం పెరుగుతుందన్నారు. ఇప్పటికే అధిక టోల్ ఛార్జీలు, చమురు ధరల వల్ల ఇబ్బందులు పడుతున్న వాహన యజమానులపై కొత్త రవాణా నిబంధనల పేరుతో మరింత భారాన్ని మోపడం తగదని, వెంటనే కేంద్రం పునరాలోచన చేయాలన్నారు.

అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు : వెస్ట్ ఎసిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎటువంటి అవాంఛ నీయ సంఘ టనలు జరగ కుండా రంజాన్ స్టాల్స్ నిర్వ హిం చుకోవాలని వెస్ట్ ఎసిపి దుర్గారావు తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏ ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో వెస్ట్ డివిజన్ ఎసిపి ఎన్.వి.ఎస్.కె.దుర్గారావు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్‌సిహెచ్.కొండలరావు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సభ్యులు, రంజాన్ స్టాల్స్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి దుర్గారావు మాట్లాడుతూ రంజాన్ స్టాల్స్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ జన జీవనానికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా మునిసిపల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చిన పరిధి మేరకు స్టాల్స్ నిర్వహించుకోవాల్సిందిగా తెలిపారు.

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు 15,920

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ 15 వేల 920 ఓటర్లు ఉన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలో 4527 ఓటర్లు, 6 పోలింగ్ కేంద్రాలను వీటీజేయం డిగ్రీ కళాశాలలోనూ, మంగళగిరి రూరల్ పరిధిలో 3624 మంది ఓటర్లు ఉన్నారు. సీకే జూనియర్ కళాశాలలో ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాడేపల్లి రూరల్ గ్రామాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో 2295 మంది ఓటర్లు నాలుగు పోలింగ్ కేంద్రాల్లోనూ, తాడేపల్లి పట్టణ పరిధిలో 3224 ఓటర్లు ఉన్నారు. వీరు నాలుగు పోలింగ్ కేంద్రాల్లో, దుగ్గిరాల మండలంలో 2250 మంది ఓటర్లు ఉన్నారు. వీరు మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయనున్నారు.

శ్రీశైల మల్లన్నకు ఊరగాయ పచ్చళ్ళు

ప్రజాశక్తి మంగళగిరి

శ్రీశైలం మల్లికార్జునస్వామి వారి దేవస్థానంలోని అన్నదాన కేంద్రంకు మహాశివరాత్రి సందర్భంగా మంగళగిరికి చెందిన విజయ పికిల్స్ యజమాని కాటూరి రాము ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఐదు రకాల ఊరగాయ పచ్చళ్ళు అందజేశారు. ఐదు రకాల ఊరగాయ పచ్చళ్ళు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావుకు రాము అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అన్నదాన కేంద్రంలో స్వయంగా భక్తులకు పచ్చళ్ళు వడ్డించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు ఎనిమిది లక్షల 51 వేల రెండు వందల రూపాయలు విలువైన రెండు టన్నుల 400 కిలోల ఊరగాయ పచ్చళ్ళు అందజేశామన్నారు. చిన్న ముక్కల మామిడి, మామిడి తురుము, పండుమిర్చి గోంగూర, ఉసిరి, నిమ్మకాయ పచ్చళ్ళు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా,గుంటూరు జిల్లాల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

నెలల పాలనలో ప్రధాన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాల కల్పనగానీ, ప్రాజెక్టులకు నిధులు లేవన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తే లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ బంజార హిల్స్‌లో కోట్ల విలువైన ఇంటి స్థలాలను తిరస్కరించి, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరిన ఘనతకు పిడిఎఫ్‌కు ఉందన్నారు. 18 ఏళ్లలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజల కోసమే పనిచేశామని చెప్పారు. విద్య, వైద్యం పెద్ద ఎత్తున ప్రైవేటుపరం అవుతున్న నేపథ్యంలో వాటి పరిరక్షణకు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.హనుమంతరావు, జెవివి నాయకుటు టి.జాన్‌బాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నాయకులు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దుష్ప్రచారం తగదు..

గత మూడు నాలుగు రోజులుగా ప్రత్యర్థి నుండి తనపై వ్యక్తిగత దుష్ప్రచారం తగదని లక్ష్మణరావు అన్నారు. ఆ విధంగా తాము కూడా చేయదలుచుకుంటే చాలా ఉన్నాయన్నారు. అటువంటి విధానం మాది కాదన్నారు. ధైర్యం ఉంటే విధానాల ప్రాతిపదికన పోరాడాలన్నారు. మీరు ప్రజలకు ఏం చేశారో మీరు చెప్పండి... మేం ఏం చేశామో చెబుతామని ఘాటుగా స్పందించారు.అలా కాకుండా వ్యక్తిగతంగా కించపరిచే చర్యలు మానుకోవాని హితవుపలికారు. ఇటువంటి తప్పుడు విమర్శలను విజ్ఞులైన ఓటర్లు గమనిస్తూనే ఉన్నారన్నారు. గత సిఎం జగన్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు హెలిప్యాడ్ వద్ద వివిధ రకాల సమస్యలపై వేర్వేరు వినతిపత్రాలు ఇచ్చే క్రమంలో కింద జారిపడిన కాగితాన్ని తీసుకుంటుంటే సిఎంకు కాళ్లు మొక్కినట్లు ప్రత్యర్థులు చిత్రీకరించటం శోచనీయం అన్నారు. ఏ ప్రభుత్వానికి కాళ్లు మొక్కే సంస్కృతి మాకు లేదని మంచి చేస్తే సమర్థిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే తప్పని చెబుతూ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించామని చెప్పారు.

బడ్జెట్‌లో జిల్లాకు కేటాయింపులు దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి)

చర్చనీయాంశంగా మారింది. శాసన సభలో జిల్లా నుంచి ప్రతిపక్షం లేనందున శాసన మండలిలో ప్రతిపక్షంగా వైసిపి కీలకంగా వ్యహరించే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు జిల్లాకు ఎంత మేరకు నిధులు సమీకరించగలరన్నదీ చర్చనీయాంశంగా మారింది. అలాగే మండలిలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వైసిపి ఎమ్మెల్సీలు ఎల్.అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,కల్పలత హాజరు అవుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజా సమస్యల ప్రస్తావనలో కీలకంగా వ్యవహరించనున్నారు.జిల్లా నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఈ సమావేశాలకు హాజరు అయి సమస్యలను ప్రస్తావించనున్నారు. జిల్లాకు చెందిన పలు అంశాలను ప్రతి సారి ప్రస్తావిస్తూ వివిధ పథకాలకు నిధులు విడుదల కేటాయించాలని, ఈ పథకాల వల్ల ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలను ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై వత్తిడి పెంచుతున్నారు. మొత్తంగా బడ్జెట్ సమావేశాల్లో జిల్లాకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏమేరకు ప్రస్తావిస్తారు? చర్చల్లో ఎంత వరకు పాల్గొంటారన్నదీ ఆసక్తికరంగా మారింది.

జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన పవర్‌లిఫ్టర్ చంద్రిక

ప్రజాశక్తి మంగళగిరి

ఈనెల20 నుంచి 23వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలో పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ నేషనల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న గుంటూరు జిల్లా మంగళగిరి చెందిన ఇంటర్నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ బొలినేని చంద్రిక 84 కే జిల విభాగం లో 3 పతకాలు సాధించారని

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధానిలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పతకాలు సాధించిన బొలినేని చంద్రిక ను ఆమె కోచ్ నరేంద్ర రాజు ని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్.న. వంశీకష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రావు, సౌత్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరావు, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు చంద్రికను వారు పేర్కొన్నారు.

జిబి సిండ్రోమ్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలని భయబ్రాంతులకు గురిచేస్తున్న గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె.శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆరోగ్య సభలో శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాధి ఎక్కువగా వైరస్ వల్ల సంక్రమిస్తుందని, ఈవ్యాధికి గురైనప్పుడు పాదాల నుండి తిమ్మిర్లు ప్రారంభమై, కాళ్ల నొప్పులు చివరికి శ్వాసకోశంలో కండరాలు కూడా దెబ్బతిని ఊపిరాడక ఆయాసం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు.నరాలపై ఉండే మైలిన్ పొర దెబ్బతినడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని వివరించారు. ఎక్కువగా ఈవ్యాధి కోళ్లు, ఆవులు మొదలగు జీవాలకు వచ్చి. వాటి నుంచి ఉత్పత్తి అయ్యే పాలు, మాంసాన్ని పచ్చిగా గానీ సక్రమమైన పద్ధతిలో వండని ఆహారం వల్ల కానీ మనుషులకు కూడా సోకుతుందని చెప్పారు. ఐతే ఈవ్యాధి లక్షలో ఒకరికే సోకే అవకాశం ఉందన్నారు. ఈవ్యాధి లక్షణాలను గుర్తించి తొలిదశలో సరైన వైద్యుల్ని సంప్రదిస్తే ఈవ్యాధి ప్రాణాంతకం కాకుండా బయటపడవచ్చన్నారు. మనం తీసుకునే ఆహారం, త్రాగే నీరు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వీలైనంత వరకు మాస్క్ ధరించాలని తెలిపారు. బ్రెయిన్‌స్ట్రోక్ గురించి వివరిస్తూ మెదడుకు వెళ్లే రక్త సరఫరా సరిగా లేనప్పుడు సంభవిస్తుందని అన్నారు . మెదడుకు సంబంధించి మతిమరుపు అనే మరో ముఖ్యమైన ఇబ్బంది సాధారణంగా చూస్తుంటామని ఈ మతిమరుపు సమస్య రాకుండా పజిల్స్, మ్యాథమెటిక్స్‌కు సంబంధించినవి ప్రాక్టీస్ చేస్తూ ఉంటే అధిగమించ వచ్చునని తెలిపారు. అలాగే షుగర్ వ్యాధి గురించి, థైరాయిడ్ సమస్య గురించి సంపూర్ణ అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం చేసే వారికి, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండే వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు గాల్ బ్లాడర్‌లో రాళ్లు స్టోన్స్ ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. వివిధ కారణాలవల్ల కిడ్నీస్ దెబ్బతింటే రక్తం శుద్ధి చేసే ప్రక్రియ ఆగిపోయి, ఆ అపరిశుభ్రమైన రక్తం అవయవాలకు వెళ్లి వివిధ అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున. డయాలసిస్ అనే ప్రక్రియ ద్వారా రక్తాన్ని పరిశుభ్రపరచాల్సి ఉంటుందన్నారు. సభలో అవగాహన సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివత్తి చేశారు. అవగాహన సభ్యులు డాక్టర్ శంకర్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో టీ.వీ .సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, సభ్యులు తిరుమలరావు , జె.కే.సీ కాలేజ్ విశ్రాంత అధ్యాయులు డాక్టర్ ఆర్.రామచంద్రరావులు పాల్గొన్నారు.

శ్రమదోపిడీ చేస్తున్న బ్యాంకులు

మార్చిలో జరిగే సమ్మెను జయప్రదం చేయండి

బ్యాంకు ఉద్యోగులకు ఏఐబీఈఏ పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బ్యాంకులలో నాల్గో తరగతి ఉద్యోగుల వ్యవస్థ క్రమంగా క్రమంగా కనుమరుగు అవుతోందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి బీఎస్ రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. సబార్డినేట్ కేడర్ ఉద్యోగాలలో అతి తక్కువ వేతనాలతో తాత్కాలిక ఉద్యోగులను నియమించి బ్యాంకులు శ్రమదోపిడీ చేస్తున్నాయని అన్నారు. గుంటూరులో గత రెండు రోజులుగా జరుగుతున్న ఇండియన్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ (ఏపీ అండ్ టీఎస్) వర్కింగ్ కమిటీ సమావేశాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. యూనియన్ ఛైర్మన్ కె.రాధాకష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎస్ రాంబాబు మాట్లాడుతూ క్లరికల్ స్టాఫ్ సంఖ్యను కూడా బ్యాంకులు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం తగ్గిస్తూ వస్తున్నాయని అన్నారు. దాదాపు లక్ష క్లరికల్ ఖాళీలు బ్యాంకులలో ఉన్నాయని వెల్లడించారు. బ్యాంకులన్ని అవార్డ్ స్టాఫ్ కేడర్లలో నియమకాలు తక్షణమే చేపట్టాలని కోరారు. తాత్కాలిక ఉద్యోగులను బ్యాంకులలో ఉన్నా ఖాళీలలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 2010 సంవత్సరం తరువాత బ్యాంకులలో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బ్యాంకులలో అయిదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఐడీబీఐ బ్యాంకును ప్రైవేటువరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించి, ఐడీబీఐ బ్యాంకును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ను అప్డేట్ చేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి యునైటెడ్ ఫోరం బ్యాంకు యూనియన్ల ఆధ్వర్యంలో మార్చి 24, 25 తేదీలలో రెండు రోజులు సమ్మెను దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి

సమావేశంలో ప్రసంగిస్తున్న రాంబాబు

పివి కష్ణారావు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంకులో క్లరికల్ నియమకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, బోనస్ పేమెంట్ చేయాలని కోరారు. తాత్కాలిక ఉద్యోగులను బ్యాంకులో ఉన్న ఖాళీలలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేఎల్యూ లా కాలేజీ ప్రిన్సిపల్ ఎన్.రంగయ్య ,అధ్యక్షులు ఎంఎస్ కుమార్ ,సంయుక్త ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.

డాబాపైకి చేరుకున్న కోతుల గుంపు

కోతుల స్వైరవిహారం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని వడ్డమానులో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇళ్లపైకి ఎక్కి నానా యాగీ చేస్తున్నాయని, చేతిలో ఏదైనా ఆహార పదార్థం కనబడితే చాలు అదాటుగా మీదకి లంఘించి గుంజుకు పోతున్నా యని గ్రామస్తులు వాపోతున్నారు. ఇళ్లల్లోకి ప్రవేశించి వంట పాత్రలను, ఆహార పదార్థాలను చెల్లాచెదారం చేస్తున్నాయని, కోతుల ఆగడాలతో భయంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. సమీపంలోని మొక్కజొన్న, టమాటా చేలల్లోకి వెళ్లి పంటను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల ఆగడాలకు అంతు లేకుండా పోతోందని, సంబంధిత అధికారులు సమస్యపై దష్టి సారించాలని వారు కోరుతున్నారు.

గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుర్తు తెలియని మృతదేహం

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేట పట్టణం వినుకొండ రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆది వారం గుర్తు తెలియని యువకుని మృత దేహం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 1వ పట్టణ సిఐ ఎంవి చరణ్ మృతదేహాన్ని పరిశీలించి ఏరియా ఆస్పత్రి శవాగారానికి తరలించారు. మృతుని వయసు 35 ఏళ్ల వరకు ఉండవచ్చన్నారు. వివరాలు తెలిసినవారు సెల్ నెం. 9440796224 నందు సంప్రదించాలని సిఐ తెలిపారు.

కుటుంబ సభ్యులతో బాధితురాలు పార్వతి

పూరిల్లు దగ్ధం..

ప్రజాశక్తి మంగళగిరి

పట్నంలోని గండాలయ్య పేట మూడో వార్డు కళ్యాణ మండపం వెనుక అగ్ని ప్రమాదంలో బాలసాని పార్వతి పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రాంతానికి చెందిన గోపి అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిసై ఉద్దేశపూర్వకంగా బాలసాని పార్వతి ఇంటికి ఆదివారం తెల్లవారుజామున నిప్పంటించి పారిపోయినట్లు సమాచారం. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో రూ. 50వేలు నష్టం జరిగిందని బాధితురాలు పార్వతి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆదుకోవాలని వారు కోరారు. కాగా గోపి తప విక్రుత చేష్టలతో అక్కడ నివసించే ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అనే ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పలువురు తెలిపారు. ప్రశ్నించే వారిపై దాడులు కూడా చేస్తున్నాడని ఆరోపించారు. ఈ మేరకు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా వారు తెలిపారు.

కొమ్మలు తొలగించండి సారూ....!

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సంజీవ్ నగర్ ప్రాంతంలో మురుగు కాలవపై అడ్డంగా బడిన చెట్ల కొమ్మలతో పాటు చెత్త చెదరాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల విద్యుత్ సిబ్బంది హైటెన్షన్ వైర్లకు అడ్డొస్తున్నా యని చెట్ల కొమ్మలను నరికి వేశారు. నరికివేసిన కొమ్మలు మురుగు కాల్వపై పడటంతో కాలువలో మురుగు, పారు దల నిలిచిపోయింది. మురుగు నిలిచి పోవడంతో ఇళ్ళ ముందు దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపో తున్నారు. దోమలు వృద్ధి అవుతాయని ఆందోళన చెందు తున్నారు. రకరకాల సీజనల్ అంటువ్యాధులు ఎక్కడ ప్రబలుతాయోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తు న్నారు. మున్సిపల్ సిబ్బంది సంజీవ్‌నగర్ మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మురుగు కాల్వపై పడిన చెట్టు కొమ్మలు

సుల్తానాబాద్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి తెనాలి

స్థానిక సుల్తానాబాద్ ఆలపాటి నగర్‌లో ఓ ఇంట్లో ఆదివారం వంట గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. స్థానికుడు గౌరీశంకర్‌కు చెందిన ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఫ్రిడ్జ్, మరికొంత సామగ్రి అగ్నికి ఆహుత య్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మంటలను ఆర్పివేశారు. సుమారు రూ. 50 వేలు నష్టం సంభవించి ఉంటుందని బాధితులు తెలిపారు.

బైక్ దగ్ధం ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి తెనాలి

స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఓ లాడ్జి వద్ద నిలిపి ఉంచిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. లాడ్జిలో పని చేసే యువకుడికి చెందిన బైక్ కాలిపోతూ పొగలు రావడాన్ని శనివారం అర్ధరాత్రి స్థానికులు, లాడ్జిలో ఉన్న వారు గమనించారు. వాహనం యజమాని త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోటప్పకొండపై అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ 26న కోటప్పకొండ తిరుణాళ్ల సందర్భంగా అధికారులు ప్రజా ప్రతినిధులు తిరునాళ్ళ ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వారం రోజులుగా కోటప్పకొండపైన పరిసర ప్రాంతాలలో పారిశుధ్య, ఇతర అభివృద్ధి పనులు పర్యవేక్షించారు. కాగా ఆదివారం సాయంత్రం మెట్ల మార్గంలో గుర్తు తెలియని వ్యక్తులు తలపెట్టిన నిర్వాకం వల్ల ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండిపోయిన చెట్లకు మంటలు అల్లుకుని మంటలు వ్యాపించాయి. ఆలయ అధికారులు అటవీ, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా

మెట్ల మార్గంలో వ్యాపించిన మంటలు

ఆలయ అధికారులు అనుమానితుడిగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి తెనాలి

ఓ మహిళపై దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని ముత్తెంశెట్టిపాలెంకు చెందిన రవికి పక్క ఇంట్లో నివసించే గుంటినపల్లి నాగమణితో వాహనం నిలిపే విషయంలో వివాదం జరిగింది. ఇది మనసులో పెట్టుకున్న రవి తన మరో ఇద్దరు స్నేహితులతో కలసి వెళ్లి ఆమె, ఆమెతో సహజీవనం చేస్తున్న వ్యకిపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఇంటి గోడను నెట్టి పడేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైవేపై బోల్తాపడిన వాటర్ ట్యాంక్

హైవేపై వాటర్ ట్యాంక్ బోల్తా

విజయపురి సౌత్: ఎదురుగా వస్తున్న గేదెలను తప్పించ బోయి వాటర్ ట్యాంక్ హైవేపై బోల్తా పడిన సంఘటన మాచర్ల మండలంలోని భైరవునిపాడు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మాచర్ల నుంచి నీటిని నింపుకొని 7వ మైలుకు వెళు న్న వాహనం సరిగ్గా భైరవుని పాడు వద్దకు రాగానే గేదెలు అడ్డుగా రావడంతో అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. అనంతరం క్రేను సహాయంతో వాహనాన్ని తొలగించారు. డ్రైవర్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No : 39/2023
IN
O.S.No: 149/2021
నరాల అంజిరెడ్డి ..డి.హెచ్.ఆర్
వర్సస్
బండారు రమణ ..జె.డి.ఆర్
జె.డి.ఆర్ చిరునామా
జె.డి.ఆర్)బండారు రమణ తండ్రి ఏడుకొండలు, హిందూ, వ్యాపారము, వయసు సుమారు 42 సంవత్సరాలు, నివాసం గంజనగుండ్ల, గుంటూరు నగరం, జేసిజేసీ
ప్రస్తుత నివాసం : ఫ్లాట్ నెంబర్ సి-9, ఇంటి నంబరు 3-16-716, ఎస్‌విఎన్ కాలని, గుంటూరు నగరం మరియు జిల్లా.
డిక్రీ హోల్డర్ ద్వారా వేలం కోసం దాఖలు చేసిన పైపిటిషన్‌లో, దరఖాస్తు దాఖలు చేయబడిందని మీకు తెలియజేయబడినది మరియు మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా సముచితంగా సూచించబడిన మరియు అన్ని మెటీరియల్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరని కోర్టుకు హాజరు కావాలని దీని ద్వారా తెలియ జేస్తున్నాము. వేలంపై పిటిషన్‌కు సంబంధించి వాయిదా 27వ తేదీ ఫిబ్రవరి నెల 2025సం:లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు నాటి వేలం పద్ధతులను నిర్ణయించడానికి ఏర్పాటు చేయబడింది లేనిచో మీ పరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
తేదీ: 23-02-2025
స్థలం : గిద్దలూరు
ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ భాషా,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు

హలీం తయారు చేస్తున్న అబ్దుల్ వహీద్ (ఫైల్)

హీద్ హలీం సెంటర్ రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని జండా చెట్టు వద్ద గత 25 సంవత్సరాలుగా హలీం సెంటర్‌ను నిర్వహిస్తున్న అబ్దుల్ వహీద్ ఆదివారం రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వహీద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వహీద్ మాట్లాడుతూ 25 సంవత్స రాలుగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నామని, ఈఏడాది కూడా రంజాన్ మాసంలో హలీంసెంటర్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ కొత్త రవికిరణ్, డాక్టర్ కొత్త శశి కిరణ్, డాక్టర్ నయీమ్ ఖాన్, ఇర్ఫాన్, అబ్దుల్ ఆసిఫ్, అష్రఫ్ పాల్గొన్నారు.

అంతర్జాలంలో తెలుగు విరివిగా వాడాలి

ప్రజాశక్తి - గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా మహిళా మేధావులు, కవయిత్రులు మాట్లాడారు. నాణ్యమైన చదువులకు మాతభాష మాధ్యమమే కీలకమని ప్రపంచవ్యాప్తంగా జరిగిన.. జరుగుతున్న పరిశోధనలు తేల్చి చెబుతున్న నేపథ్యంలో అమ్మ భాషలో అభ్యసనం ఎందుకు వెనక పడుతోందో అందరూ ఆలోచించాలి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, కవయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తి అభివద్ధిలోనూ.. వ్యవస్థల పురోభివృద్ధిలో భాష పాత్ర కీలకమని, కేవలం మాట్లాడుకోవడానికి మాత్రమే కాదు, విద్య నేర్చు కోవడానికి, దాని ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధించడానికి మాతృభాష అవసరం అన్నారు. మాట్లాడే విధానం, నేర్చుకునే పద్ధతులు, సమాజంతో మెరుగైన సంబంధాలను ఏర్పరచు కోవడం వంటివి భాషా జ్ఞానం వల్లనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సూర్యలక్ష్మి, శోభ, రచయిత్రి టి. పద్మావతి ప్రసంగించారు.

ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటున్న వైద్యులు

యడ్లపాడులో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి - యడ్లపాడు

బాసట ఆధ్వర్యంలో ఆదివారం పిఆర్ విజ్ఞాన కేంద్రం (యడ్లపాడు)లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 230 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి రెండు నెలలకు సరిపడా మాత్రలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు గుంటుపల్లి దివ్య తేజ సొంటినేని నవ్యశ్రీ, గుంటుపల్లి భవ్యతేజ , నేలటూరి రాజేశ్వరి పాల్గొని పేషెంట్లకు తగిన సూచనలు సలహాలు అందించారు. వాలంటీర్లకు సీనియర్ లెక్చరర్ రావూరి దేవయ్య భోజన ఏర్పాట్లు చేశారు. కార్య క్రమంలో బాసట సభ్యులు నూతలపాటి కాళిదాసు, సామి నేని శ్రీనివాసరావు, ముత్తవరపు రవీంద్రబాబు, కేతా రామ బ్రహ్మం, పోపూరి శ్రీనివాసరావు, బచ్చురాజేష్‌కుమార్, ముత్తవరపు వేణుగోపాల్, కోయ రామోజీ రావు, రావి సురేష్‌బాబు, చిట్టిపోతు రంగారావు, రావూరి సురేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం.. ప్రచారానికే పరిమితం...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ నిషేధం.. ప్రచారానికి పరిమితమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిషేధిస్తున్నా.. అది ప్రకటనలకే సాధ్యంగా ఉంది. ప్లాస్టిక్ నిషేధం అమలు పకడ్బందీగా జరుగుతుందని అధికారులు చెబుతున్నా.. బహిరంగంగా మున్సిపల్ అధికారుల ఎదుటే విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం అవుతున్నా.. తీసుకున్న శూర్యమే. నరసరావుపేట పట్టణంలోని అన్ని దుకాణాలు, ప్రధాన వాణిజ్య కూడళ్లలో సైతం ప్లాస్టిక్ అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ప్రజా ఆరోగ్య, పారిశుధ్య విభాగం సిబ్బంది ఎక్కడైనా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే ఆయా దుకాణాదారులు, వ్యాపారులకు లోపాయికారికంగా సహకరిస్తూ అందిన కాడికి దండుకుని జేబులు నింపుకొని వదిలేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు తోపుడు బండ్లపైన.. హెూటళ్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు వద్ద, పాలు, ప్లాస్టిక్ కవర్లలోనూ, కూరగాయలు విక్రయ దుకాణాల్లోనూ యథేచ్ఛగా కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల 121 మైక్రానుల కంటే ఎక్కువ మందం ఉన్నట్లు ముద్రించిన కవర్లు కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి పకడ్బందీగా చర్యలు తీసుకోకుంటే నిషేధిత లక్ష్యం నీరుగాక తప్పదని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ విచ్చల విడిగా వినియోగిస్తున్నారు. కొబ్బరిబొండాల దుకాణాల వద్ద పల్చని ప్లాస్టిక్ బాటిళ్లు, కొన్ని హెూటళ్లల్లో అల్పాహారం స్టాల్స్ వద్ద ప్లాస్టిక్ స్పూన్లు, ఫోర్కులు, గ్లాసులు వాడుతున్నారు. మార్కెట్లోని పలు దుకాణాలలో వీటిని అమ్ముతుండటంతో వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. నిషేధిత వస్తువులు విక్రయించే దుకాణాలపై అధికారులు కఠినంగా వ్యవహరించడం లేదనే విమర్శలున్నాయి. ప్రజా ఆరోగ్య విభాగానికి సిబ్బంది నిబంధనలు అమలు పక్కాగా చేపట్టాల్సిన అవసరం ఉంది. వార్డు సచివాలయంలో కార్యదర్శులు శానిటరీ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు పక్కాగా దృష్టి సారించి నిబంధనలు, అమలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్లాస్టిక్ నిషేధం ఏమంత కష్టం కాదని కొన్ని పట్టణ పురపాలక సంస్థలలో ఇప్పటికే నిరూపించిన విషయం తెలిసిందే. కఠిన చర్యలు లేకపోవడంతోనే ప్రత్యేక సందర్భాలలో రకరకాల కార్యక్రమాలతో హడావుడి చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు మామూలు రోజులలో పర్యావరణ పరిరక్షణపై గట్టి దృష్టి సారించడం లేదు. పట్టణంలో కూరగాయల మార్కెట్, స్టేషన్ రోడ్డు మల్లమ్మ సెంటర్, పల్నాడు రోడ్డు వంటి ప్రధాన కూడళ్లల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఎక్కువగా కనిపిస్తోంది. సింగిల్ యూజ్ బాటిళ్లు విక్రయించే దుకాణాలు పట్టణంలో చాలా ఉన్నాయి. వీటి అన్నిటిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఒక ప్రాంతంలో వాడిపడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

రైతులకు వారాబందీ లేకుండా సాగునీరివ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులకు వారాబందీతో ప్రమేయం లేకుండా సాగు నీరు ఇవ్వాలని వైసిపి రైతు విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం రైతులు రెండవ పంటగా మొక్కజొన్న, దాళ్వా వరి, మినుము, పెసర పంటలను సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద రైతులు వేల ఎకరాలలో రెండవ పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి వారాబందీగా సాగు నీరు ఇస్తామని తెలపడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఇదే విషయాన్ని డిసెంబర్ మొదటి వారంలో ప్రకటించి ఉంటే రైతులు రెండవ పంట సాగుచేసేవారు కాదని పేర్కొన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులకు సంపూర్ణంగా సాగు నీరు అందించినట్లు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటినా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని, ఎరువుల కొరత ఏర్పడిందని, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయలేకపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి ఏప్రిల్ 30 వరకు ఎటువంటి వారాబందీ లేకుండా సంపూర్ణంగా సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

బెజగం రవికుమార్‌కు పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లికి చెందిన రంగస్థలం నటుడు బెజగం రవికుమార్‌కు 'గ్లోబల్ ఫౌండేషన్ ఎల్‌సీఈఎస్ ఫౌండేషన్ ఒంగోలు వారి 'స్టార్ గోల్డెన్' అమర గాయకుడు 'ఘంటసాల జాతీయ స్ఫూర్తి' సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. శనివారం ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని సూరారెడ్డిపాలెంలో శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో స్థానిక గ్లోబల్ ఫౌండేషన్ ఎల్‌సీఈఎస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయి వివిధ రంగాల్లో కళాకారులకు అమర గాయకుడు ఘంటసాల వర్ధంతి సందర్భంగా పురస్కారాల ప్రధానం నిర్వహించారు. ఈ సభకు లిటిల్ ఛాంప్స్ అకాడమీ అధ్యక్షులు బుచ్చేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట రత్నం అధ్యక్షులుగా వ్యవహరించారు. తలపాగా, జ్ఞాపిక అందజేశారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి- వినుకొండ

విద్యార్థులు ఆత్మవిశ్వాసం, లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రముఖ మోటివేటర్ సుధీర్ సాండ్రా అన్నారు. స్థానిక సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ హైస్కూల్‌లో ఆదివారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన మోటివేషన్ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. విద్యార్థులు తమ అభిరుచి, ఆసక్తి, ప్రతిభ, నైపుణ్యాలకు అనుగుణంగా లక్ష్యాలను ఎంచుకోవాలని.. అందుకనుగుణం ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి, వైసిపి నాయకులు గంధం బాలిరెడ్డి, ఎంపీపీ జయరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన దిగుబడి.. ధర పతనం

నిరాశలో శనగ రైతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆరుగాలం కష్టపడినా ఆశించిన దిగుబడులు రావడం లేదని శనగ రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. పల్నాడు జిల్లాలో పలు గ్రామాల్లోని రైతులు రబీలో రెండో పంటగా శనగ పంటనే అధికంగా సాగు చేశారు. 35,600 హెక్టార్లలో రైతులు అపరాల సాగు చేపట్టగా.. ఇందులో 50 శాతం వరకు శనగ పంటను సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. పంట వేయక ముందు క్వింటా రూ.8,900 నుంచి రూ.9 వేల వరకు ధర వెచ్చించి విత్తనాలు కొనుగోలు చేసి విత్తుకుంటే... పంట చేతికి రాగానే, క్వింటా ధర అమాంతం పడిపోయింది. రూ.5,500 నుంచి రూ.6 వేలకు చేరుకోవడంతో శనగ రైతులు ధరాఘాతంతో విలవిలలాడిపోతున్నారు. పంట దిగుబడి కోసం సస్యరక్షణ చర్యల కింద మందులు, పిచికారీ కోసం రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టామని చెబుతున్నారు. దిగుబడులు ఎకరానికి 4 - 6 క్వింటాళ్ల వరకు మాత్రమే వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది 8 నుంచి 10 క్వింటాళ్ల మేరకు వచ్చేవని గుర్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఖరీఫ్, రబీ సీజన్ పంటలకు ముందే బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసేదని.. కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో పెట్టుబడులకు అప్పులు చేశామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం జమ చేసి ఉంటే పెట్టుబడి ఖర్చులు మిగిలేవని పేర్కొంటున్నారు. కొనబోతే కొరివి.. అమ్మబోతే అడవి అన్న చందంగా తమ పరిస్థితి తయారైందని రైతులు వాపోతున్నారు. దిగుబడులు రాక అల్లాడుతుంటే.. దీనికి తోడు ధర రూ.5,800లకు పడిపోవడం ప్రభుత్వ వైఫల్యమని చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి మద్దతు ధరకు ఎటువంటి నిబంధనలూ లేకుండా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తే అప్పుల ఊబిలో నుంచి శనగ రైతులు బయటపడతారని చెబుతున్నారు.

క్రీడలతో ఆరోగ్యం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మంచి సమాజం ఏర్పడాలంటే ఆరోగ్యంగా ఉండాలని.. ఆరోగ్యకర జీవనం ఆటలతోనే సాధ్యపడుతుందని పెదకూరపాడు తహసిల్దార్ నీలి ధనలక్ష్మి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్, కబడ్డీ.. మహిళలకు, పురుషులకు వేరువేరుగా జరిగిన 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్ పోటీలు ముగిసినట్లు జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు ఆదివారం తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని క్రీడా ప్రాంగణంలో జరిగిన పోటీలలో విజేతల వివరాలను వివరించారు. షీల్డ్ , ప్రశంసా పత్రాల పంపిణీలో తహసీల్దార్ ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాలీబాల్ పోటీలలో పెదకూరపాడుకు చెందిన జి ఆర్ సి ఆర్ కె శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమీ టీం ప్రథమ స్థాయిలో విజేతగా నిలవగా, మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన టీం ద్వితీయ స్థాయిలో విజేతగా నిలిచినట్లు వివరించారు. కబడ్డీ పోటీలలో పెదకూరపాడుకు చెందిన టీం ప్రథమ స్థాయిలో, జి ఆర్ సి ఆర్ కె శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమీ టీం ద్వితీయ స్థాయిలో విజేతగా నిలిచారు. 100 మీటర్ల మహిళల పరుగు పందెంలో హన్సిక ప్రథమ, వాగ్దేవి ద్వితీయ స్థానంలో నిలిచారు. షాట్ పుట్‌లో జ్యోతి మొదటి స్థానంలోనూ, కావ్య ద్వితీయ స్థానంలోనూ, దీక్షిత తృతీయ స్థానంలోనూ నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. పురుషుల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో సూర్య ప్రథమ, అశోక్ ద్వితీయ, బాలాజీ తృతీయ స్థానంలో నిలిచారు. షాట్ పుట్ పోటీలలో వెంకట్ ప్రథమ, సూర్య ద్వితీయ, బ్రహ్మం తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలను తహసీల్దారు అభినందించారు.

లక్ష్మణరావు గెలుపు.. అందరి బాధ్యత

ప్రజాశక్తి- మాచర్ల

నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన కేఎస్ లక్ష్మణరావును మరోసారి శాసనమండలికి పంపాల్సిన బాధ్యత మనందరిదని సీఐటీయూ నాయకులు ఆంజనేయులు నాయక్, బండ్ల మహేష్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిలబడి, పోరాడే వ్యక్తిని గెలిపించాలని కోరారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, అవుట్‌సోర్సింగ్, మున్సిపల్ కార్మికుల సమస్యలపైనే కాక.. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై లక్ష్మణరావు శాసనమండలిలో తన వాదనను వినిపించారన్నారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఆయనను గెలిపించుకోవడం మనందరి బాధ్యతన్నారు.

మార్కెట్‌లోకి మామిడి..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేసవి కాలం అంటేనే కోయిలల మధుర గానానికి, మల్లె పూల సువాసనకు, మామిడి పండ్ల తియ్యదనానికి పెట్టింది పేరు. అది కాలమహిమ. ఇంకా ఆరంభంలోనే అప్పుడే మామిడి మార్కెట్‌లో ప్రత్యక్షమైపోతోంది. సాధారణంగా చిత్తూరు రకం మామిడి కాయలు కాస్త ఆలస్యంగా మే చివరి నుంచి జూన్ ఆఖరు వరకు అందుబాటులో ఉంటాయి. అటువంటిది మామిడి కాయలు నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులో, నకరికల్లు ఆంజనేయ స్వామి ఆలయం కూడలి వద్ద రోడ్డుకు ఇరువైపులా గుట్టలు గుట్టలుగా విక్రయానికి ఉంచడం కాస్త విడ్డూరంగా అనిపించింది. 1కిలో ధర 120 ల నుంచి రూ. 150 చొప్పున విక్రయిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి ఒక వ్యాపారి కాయలు కొనుగోలు చేసి కూలికి మనుషులను నియమించి విక్రయాలు జరుపుతున్నారు. చిత్తూరు జిల్లాలో, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ చుట్టుపక్కల కొన్ని ప్రాంతాలలో ఈ రకం మామిడి కాయలు కాస్తుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ రకం మామిడి పండు సాధారణ మామిడి పండు మాదిరి రంగు ఉన్నప్పటికీ వాసన, రుచి మాత్రం సాధారణ పండులా లేదని వినియోగదారులు చెబుతున్నారు.

సారాయి ప్రభావిత ప్రదేశాలలో తనిఖీలు

ప్రజాశక్తి -ఈపూరు

నవోదయం-2 కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలంలోని యనమీడి తాండా సారాయి ప్రభావిత ప్రాంతాలలో ఇన్చార్జి ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ పోలీసులు తండావాసులతో మాట్లాడుతూ.. సారాయి తయారు, రవాణా చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఇది చట్టరీత్యా నేరమని, అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కునికిన కోడి!

- కిటకిటలాడిన చేపల మార్కెట్
- బర్డ్ ఫ్లూ ప్రభావంతో వెలవెలబోయిన చికెన్ దుకాణాలు
- ఖరీదైనా పుంజుకున్న మటన్ విక్రయాలు

జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్న చికెన్ స్టాల్స్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆదివారం అంటేనే మాంసాహార ప్రియులకు పండగ. దీనికి తోడు అన్ని వర్గాలకూ అందుబాటులో ఉండేది చికెన్. కొద్దిరోజులుగా బర్డ్ ఫ్లూ భయం వల్ల చికెన్ మార్కెట్ వెలవెలబోయింది. ఫలితంగా చేపల మార్కెట్‌కు విపరీతమైన గిరాకీ పెరిగింది. ప్రభుత్వపరంగా చికెన్ విక్రయాలను ప్రోత్సహిస్తూ ఎంత ప్రచారం నిర్వహించినా ప్రజల్లో అపోహలు వీడలేదన్నది స్పష్టమవుతోంది. వాస్తవానికి తెనాలి పట్టణంలో మటన్, చికెన్, చేపల విక్రయాలు అధికం. మున్సిపల్ మార్కెట్లో అధికారికంగా నిర్వహించే విక్రయాలకు తోడు, పట్టణంలో పలుచోట్ల చికెన్, మటన్, చేపల విక్రయాలు జరుగుతుంటాయి. దీనికి తోడు ఆదివారం తెనాలి-విజయవాడ మెయిన్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో, ఫుట్ పాత్‌పై పెద్ద ఎత్తున చేపల విక్రయాలు జరుగుతుంటాయి. పట్టణంలో పలుచోట్ల ఆదివారం మాత్రమే తాత్కాలికంగా స్టాల్స్ ఏర్పాటు చేసి చికెన్, మటన్ విక్రయాలు కొనసాగిస్తుంటారు. ఇటీవల చికెన్ విక్రయాలపై బర్డ్ ఫ్లూ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో చికెన్ ధరలు, విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఆదివారం ప్రత్యేకించి కొన్నిచోట్ల కేజీ చికెన్ రూ.180, మరికొన్నిచోట్ల రూ.160 నుంచి రూ. 120 వరకు తగ్గించి విక్రయించినా షాపులు వెలవెలబోయాయి. నామమాత్రపు విక్రయాలే జరిగాయి. చేపల విషయానికి వస్తే మార్కెట్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. చేపలలో రాగండి కేజీ రూ.180, బొచ్చెలు రూ.240, కోరమేను రూ.600, రొయ్యలు సైజులను బట్టి వివిధ ధరల్లో విక్రయించినా కొనుగోళ్లు భారీ స్థాయిలో జరిగాయి. చేపలు కొనడం కంటే, వాటిని శుభ్రం చేయించే దగ్గర వందల సంఖ్యలో ప్రజలు క్యూ కట్టారు. చేపల గిరాకీకి తోడు నిరీక్షించడం అధికంగా ఉండటంతో ఆ ప్రభావం మటన్ మీద పడింది. కేజి రూ.800 పెట్టయినా మటన్ కొనేందుకు ప్రజలు ఎగబడ్డారు. మొత్తం మీద చికెన్ కొనుగోళ్లకు మాత్రం పూర్తిగా ఆదరణ తగ్గింది. బర్డ్ ఫ్లూ ఉన్న ప్రాంతాలలో పది కిలోమీటర్ల మేర రెడ్ ఎలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం.. మిగిలిన చోట చికెన్ క్రయవిక్రయాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేసింది. ప్రజారోగ్యంపై దుష్ప్రభావం చూపదని కూడా ప్రకటించింది. గుంటూరు పట్టణంలో ఇటీవల పౌల్ట్రీ ఫారాల యాజమాన్యం అపోహలు తొలగించేందుకు చికెన్‌తో ఉచితంగా రకరకాల వంటకాలు చేసి భోజనాలు కూడా పెట్టారు. ఒకవైపు పౌల్ట్రీ ఫారాల యాజమాన్యం, మరోవైపు ప్రభుత్వం ఇన్ని రకాలుగా ప్రకటనలు చేసినా ప్రజలలో అపోహలు వీడలేదు. రూరల్ గ్రామాలలో మాత్రం అక్కడక్కడ చికెన్ విక్రయాలు సాధారణంగా జరిగాయన్నది సమాచారం. పైగా తెనాలి ప్రాంతంలో ఎక్కడా ప్రభావం లేదు. అయినప్పటికీ బర్డ్ ఫ్లూ ప్రభావం చికెన్ విక్రయాలపై గణనీయంగా చూపిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రజల్లో అపోహలు తొలగించేందుకు, పౌల్ట్రీ యాజమాన్యానికి నైతిక మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం మరింతగా ప్రచారం నిర్వహించాల్సి ఉంది.

చేపలు శుభ్రం చేసే దగ్గర జనం రద్దీ

కిటకిటలాడుతున్న చేపల మార్కెట్

సామాన్య ప్రజల గొంతుక.. కె.ఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కేఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పెదనందిపాడులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అధ్యాపకులు, రైతులు, ఉద్యోగులు, ప్రజల సమస్యల మీద నిరంతరం మండలి లోనూ, ప్రజా వేదికలపై తన గళాన్ని వినిపించే లక్ష్మణరావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మన ప్రాంత సమస్యలు గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునికీకరణ, ఇతర రైతాంగ, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు లక్ష్మణరావు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజల గొంతుక లక్ష్మణరావు గెలుపునకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్ : లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో బహుళ అంతస్తుల భవనాలలో ప్రజా సంఘాల నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచి, ప్రజా సమస్యలపై శాసనమండలిలో పోరాడే కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, డివైఎఫ్ఐ నాయకులు పల్లె భార్గవ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : మండలంలోని ఈమని, మోరంపూడి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించి, పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జట్టి బాలరాజు వై.స్టాలిన్, అద్దంకి పాములు, శేషగిరి, ఏసుపాదం, బాబురావు, రామారావు, అమ్మిరెడ్డి, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి లక్ష్మణరావుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో ప్రశ్నించే లక్ష్మణరావు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి.బాలకృష్ణ, ఎం.చంద్ర, ఎం.సాయి, బి.స్వామినాథ్, గోలి దుర్గాప్రసాద్, జె.భార్గవ్ పాల్గొన్నారు.

తాడేపల్లి : ఉండవల్లిలో పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. గ్రామంలోని వివిధ వార్డుల్లో పిడిఎఫ్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. 14 సంవత్సరాలుగా పెద్దల సభకే వన్నె తెచ్చిన కేఎస్ లాంటి వ్యక్తులను గెలిపించుకోవడం ప్రజల బాధ్యతని వివరించారు. పట్టభద్రుల నుంచి సానుకూల స్పందన వ్యక్తమైంది. లక్ష్మణరావును ఓటు వేసి గెలిపిస్తామని అంతా చెప్పారు. కార్యక్రమంలో నాయకులు తిరుపాల్రెడ్డి, మల్లెల రమేష్, జుమ్మిడి కుమార్, ఓలేటి రత్తయ్య, సురేందర్, వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఆర్వీ రాఘవయ్య, టి.భక్తి రెడ్డిపాల్గొన్నారు.

తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో ప్రజాసంఘాల కార్యకర్తలు లక్ష్మణరావుకు మద్దతుగా విస్తృత ప్రచార నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టభద్రులను గుర్తించి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బోరుగ వెంకటేశ్వర్లు, కె.మేరీ, దోకుపర్తి యోహాన్, బిట్ర రామారావు, కొండ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు శ్యామలా నగర్ పార్క్ వాకర్స్ మద్దతు తెలిపారు. ఆదివారం ప్రచార కార్యక్రమంలో శ్యామలా నగర్ పార్క్‌ను సందర్శించిన లక్ష్మణరావుకు మద్దతుగా వాకర్స్ కరపత్రాలను విడుదల చేశారు.. ఈ సందర్భంగా జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్లగా లక్ష్మణరావు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై ఉద్యమించారని తెలిపారు. సోషల్ మీడియాలో ఆయనపై అసత్య ప్రచారం చేయడంపై తగదన్నారు. చరిత్ర అధ్యాపకులు పి.పోతురాజు పాల్గొన్నారు.

తెనాలి : పీడీఎఫ్ అభ్యర్థికి మద్దతుగా పట్టణంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు వి.బాలకోటయ్య, తిరుపతయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్ వినోద్, ఎం.కిరణ్ పాల్గొన్నారు.

తెనాలిరూరల్ : ఉద్యోగ, కార్మిక, పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. స్థానిక ఐతానగర్, హయ్యర్ పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేధావి, విద్యావంతుడు, వివేకవంతుడైన కెఎస్ లక్ష్మణరావుకు మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పిల్లి రాజశేఖర బాబు, ఎస్ఎఫ్ఐ నాయకుడు తేళ్ల విజయ్ పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు మద్దతు పలుకుతున్న వాకర్స్

లక్ష్మణరావుకు ప్రజాసత్తా అధ్యక్షులు శోభన్‌బాబు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభన్‌బాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం గుంటూరులో లక్ష్మణరావును కలిసి మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజాసత్తా నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు లక్ష్మణరావు గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాలు

నర్సింగ్ విద్యతో ఉపాధి అవకాశాలు మెండు

ప్రజాశక్తి-తెనాలి

మార్త స్కూల్ ఆఫ్ నర్సింగ్ మోరంపూడిలో ఆదివారం జిఎన్ఎం, బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు క్యాపింగ్, లైటింగ్ సెరిమొని నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ యనమల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశానికి, ప్రపంచానికి నర్సుల అవసరం చాలా ఉందని చెప్పారు. నర్సింగ్ విద్య చదివిన వారికి దేశ విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. భారత దేశంలో పది వేల మంది జనాభాకు కేవలం 16 మంది నర్సులు మాత్రమే ఉన్నారని, ఇది ప్రస్తుతం మన దేశ జనాభాతో పోల్చి చూస్తే చాలా తక్కువన్నారు. ఈరే మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు రోగులకు ప్రేమతో సేవ చేయాలన్నారు. నర్సింగ్ విద్యను అభ్యసించిన వారికి వెంటనే ఉపాధి అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, డాక్టర్ నీలిమ, సంతోషి కుమారి, సౌమ్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ యల్లమాటి సమీర్ చంద్ర, మేనేజర్ పెరికల గిద్యోను, రెవ కపధానం, తలకాయలు పాల్ రత్న ప్రకాష్, చేబ్రోలు కమలాకర్, దాసరి ప్రభాకర్, నిర్మల, నళిని, సముద్రాల రాజేష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని అమరావతి కాలనీకి చెందిన శతాధిక వృద్ధుడు రావులపల్లి రాజారావు (105) ఆదివారం మృతి చెందారు. 1920 డిసెంబర్ 5వ తేదీన చండూరు మండలం యడ్లపల్లిలో జన్మించిన రాజారావుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు కృష్ణమోహన్ వద్ద ఉంటున్న ఆయన గతంలో పోస్ట్ మాస్టర్ గా పనిచేసి, పదవీ విరమణ అనంతరం, డాక్యుమెంట్ రైటర్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయన భార్య స్వరాజ్యలక్ష్మి 1985లో మృతి చెందారు.

82వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన బకాయల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 82వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎస్.కె.సుభాని, డి.రమణ, కె.వి.మోహన్.రావు, ఎం.శారద, బి.నవనీతం కూర్చొన్నారు. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె.ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కార్మికుల సమస్యను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు. అందరికీ అన్నీ చేశామని చెబుతున్న ప్రభుత్వం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు కూడా వారి సమస్యను పరిష్కరించి కార్మికుల మెప్పు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐశ్వర్య, బి.అంకయ్య, బి.సూర్యప్రకాష్, డి.మాణిక్యరావు, ఎన్.సుబ్బారావు, కేజీకే మూర్తి, జి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.రెహమాన్, ఎస్.కె.ఆరిఫ్, డి.నాగేశ్వరరావు, ఎం.సాంబశివరావు, వై.రమాదేవి, టి.దుర్గా భవానీ తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ త్రికోటేశ్వరున్ని దర్శించుకునేందుకు గిరి ప్రదక్షణకు కాలినడకన వచ్చే భక్తులకు విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం కోటప్పకొండ ప్రదక్షణ మార్గంలో ఎమ్మెల్యే అభివద్ధి పనులు పరిశీలించారు. ఏఏ ప్రదేశాలలో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండ చుట్టూ 9 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. ఈ మార్గంలో భక్తుల సౌకర్యార్థం తాగు నీరు, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే భక్తులు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలన్నారు. భక్తులు తమ వెంట ఉన్న పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలన్నారు. గిరిప్రదీక్షణ మార్గంలో ఎవరైనా అస్వస్థతకు గురైతే వారికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా 20 లక్షల మందికి పైగా భక్తులు తిరునాళ్లకు వస్తారన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా చూడాలన్నారు.

ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లే శ్వర స్వామి వారి దేవస్థానంలో ఆది వారం మహా శివరాత్రి బ్రహ్మో త్సవాల మొదటిరోజు భ్రమరాంబ అమ్మవారు పెండ్లి కుమార్తె అలంకారములో భక్తులకు దర్శన మిచ్చారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతా న ముద్దలు పెట్టు కార్యక్రమాలు దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీ నారాయణ వరప్రసాదు పర్యవేక్షణ లో వేదపండితులు, అర్చక స్వాములచే నిర్వహించినట్లు ఆలయ ఉప కమిషనరు గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆదివారం ఉభయదాతలుగా పెదకాకాని గ్రామానికి చెందిన బోయపాటి రమణ, ధనలక్ష్మీ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహాశివ రాత్రి పర్వదినమున వికలాం గులు, వృద్ధులు, చంటి పిల్లల తల్లులకు ఉచితంగా వాహనము ద్వారా శ్రీస్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.

నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న సురేష్

తుమ్మలపాలెంలో నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి ప్రత్తిపాడు:

వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆదివారం ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామ సచివాలయంలో 30 మంది మహిళలకు నీటి నాణ్యత పరీక్షల నిర్వహణ, నీటి సరఫరాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాటర్ ఎయిడ్ గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ నీటి వనరుల ద్వారా సరఫరా అవుతున్న నీరు వివిధ కారణాల వలన కలుషితం కావడంతో గ్రామ ప్రజలు వివిధ రోగాలకు, నీటి ఎద్దడికి గురవుతున్నారన్నారు. ఈ సమస్యను రూపు మాపేందుకు మహిళలకు పూర్తిస్థాయిలో నీటి నాణ్యత పరీక్ష లు నిర్వహించడం, నీటి సరఫరా వ్యవస్థను అంచనా వేయడం క్రమంగా నేర్పించడం జరుగుతుందన్నారు, గ్రామ స్థాయిలోని మహిళలు నీరు పారిశుధ్యం, పరిశుభ్రత విభాగంలో సాధికా రత సాధిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో తుమ్మలపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమాన్ జిమ్ నుండి జాతీయ స్థాయికి

వెయిట్ లిఫ్టర్ల ఉచిత శిక్షణా కేంద్రంగా హనుమాన్ జిమ్

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్స్‌గా రాణిస్తున్న మాచర్ల వాసులు

చదువుతూనే వెయిట్ లిఫ్టర్లుగా రాణింపు

గుర్తింపుతో బాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువత

స్పాన్సర్ చేస్తే మరింతగా రాణిస్తామంటున్న వెయిట్ లిఫ్టర్లు

ప్రజాశక్తి-మాచర్ల రూరల్ :

పల్నాడు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మాచర్ల. సరైన మౌళిక సదుపాయాలు ఎక్కడా కనపడవు. ఇక క్రీడా సదుపాయాలు గురించి చెప్పుకోవటానికి ఏమీ లేదు. కనీసం వాకింగ్ ట్రాక్‌లేని పట్టణం మాచర్ల. ఇటువంటి పట్టణంలో క్రీడలు, వ్యాయామం పట్ల ఆసక్తిగల రాచమంటి బ్రహ్మయ్య యాదవ్ 40 సంవత్సరాల కిందట హనుమాన్ జిమ్ ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి ఎందరినో క్రీడాకారులుగా తీర్చి దిద్దుతూ, నేడు బ్రహ్మయ్య కుమారుడు ఆదివిష్ణుయాదవ్ నిర్వహణలోని హనుమాన్ జిమ్ వెయిట్ లిఫ్టర్ల శిక్షణా కేంద్రంగా మారింది.

రాచమంటి బ్రహ్మయ్య యాదవ్ కృషితో..

బ్రహ్మయ్యయాదవ్ పట్టణంలో ఏర్పాటు చేసిన జిమ్‌లో తాను సాధన చేస్తూ, పలువురికి శిక్షణ ఇచ్చేవారు. 1983-1986 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలలో ప్రథమ, ద్వితియ, తృతీయ స్థానాల్లో నిలుస్తూ వరసగా నాలుగు సంవత్సరాలు పాటు పైస్థానంలో కొనసాగారు. ఆయనతో బాటు జిమ్‌లో తర్ఫీదు పొందిన పలువురు బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తాచాటారు. తన కుమారుడైన రాచమంటి శివకేశవయాదవ్‌ను వెయిట్ లిఫ్టర్‌గా తయారు చేశారు.

హనుమాన్ జిమ్‌నిర్వాహుకుడు రాచమంటి బ్రహ్మయ్య యాదవ్ కుమారుడైన రాచమంటి శివకేశవ యాదవ్ తండ్రి మార్గదర్శకత్వంలో సాధన చేసి 2006 జాతీయ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ 69కిలోల విభాగం పోటీలో కాంస్య పతకం సాధించారు. డిగ్రీ పూర్తి చేసిన శివ కేశవ స్పోర్ట్సు కోటాలో తపాలా శాఖలో ఉద్యోగం సంపా దించాడు. ఆల్ ఇండియా సివిల్, పోస్టల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పలుమార్లు బంగారు పతకాలు సాధించాడు. నాలుగుసార్లు ఆల్ ఇండియా బెస్టు పోస్టల్ వెయిట్ లిఫ్టర్‌గా ఎంపికైయాడు. వెయిట్ లిఫ్టింగ్‌లో శివకేశవయాదవ్ రాణించటం మాచర్ల లో మరికొందరికి స్ఫూర్తిగా నిలిచి అతడిని సంప్ర దించారు. వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు రేగళ్ల మాణిక్యరావు, కనపర్తి అమర్‌నాథ్ శర్మ వద్ద ఎన్నో మెళకువలు నేర్చుకొన్న శివకేశవ తన వద్దకు వచ్చిన యువతకు ఎటువంటి లాభాపేక్ష చూసుకోకుండా ఉచితంగా శిక్షణ ఇవ్వటం ప్రారంభించారు. సెలవుల్లో పట్టణంలోని హనుమాన్ జిమ్‌లో, మిగతా రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నారు. ఆయన శిక్షణలో పలువురు వెయిట్ లిఫ్టర్లుగా రూపొంది. పలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటటమే కాకుండా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కూడా పొందారు. ఎటువంటి క్రీడా మౌళిక సదుపాయాలు లేని మాచర్ల ప్రాంతం నుండి క్రీడల్లో రాణించటం వెనుక ఎంతో కష్టముందని శివకేశవ యాదవ్ చెబుతున్నాడు.

కోచ్ శివకేశవయాదవ్‌తో కొమెరా నీలంరాజు, మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన కొమెరా నీలంరాజు జాతీయ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ 67 కెజీల విభాగంలో గోల్డు మెడల్ సాధించారు. ఇటివలే జరిగిన పోటీల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున పాల్గొని గోల్డు మెడల్ సాధించాడు. ఇంటర్మీడియట్ చదివిన నీలంరాజు స్పోర్ట్సు కోటాలో రైల్వే శాఖలో ఉద్యోగం సాధించాడు. తండ్రి కెసిపి ఫ్యాక్టరీలో రోజూవారి కూలీ అని, తల్లిదండ్రులు పూర్తిగా మద్దతుగా నిలవటంతో ఇంత వరకు రాగలిగానని, సాధించాల్సింది చాలా ఉందని, అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా పెట్టుకొని సాధన చేస్తున్నట్లు నీలంరాజు తెలిపారు.

మంజుల దుర్గారావు, మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన మంజుల దుర్గా రావు జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ 81కిలోల విభాగంలో బంగారు పతకం సాధించారు. అలానే ఇంటర్ యూనీవర్సిటీ పోటీలలో గోల్డు మెడల్ సాధించి, జాతీయ పోటీల్లో పాల్గొన్నారు. డిగ్రీ చదివిన దుర్గారావు స్పోర్ట్సు కోటాలో సచివాలయ సెక్రటరీ ఉద్యోగం సాధించాడు. తదుపరి పోటీలకు సన్నద్ధం అవుతున్నాడు.

మంజుల అశోక్, మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన మంజుల అశోక్ దుర్గారావుకు సోద రుడు. ఖేలో ఇండియా పోటీలలో 96 కిలోల విభాగంలో గోల్డు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీలలో బంగారు పత కాలు, నేషనల్ యూత్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించాడు. తదుపరి పోటీలలో పాల్గొనేందుకు శిక్షణ పొందుతున్నాడు. పట్టణంలోని శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రి కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు.

అప్పుల మల్లికార్జునరావు

మాచర్ల పట్టణానికి చెందిన అప్పల మల్లి కార్జునరావు రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు 61కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, జిల్లా స్థాయిలో పోటీలలో రెండు సార్లు బంగారు పతకాలు సాధించాడు. ఇంటర్ చదువుతున్న మల్లికార్జున రావు జిమ్‌లో కఠిన శిక్షణ తీసుకుంటున్నాడు.

వీరంతా పేదరికంలో మగ్గుతున్న వారే..

వీరే కుండా మరి కొంత మంది బావి వెయిట్ లిఫ్టర్లుగా మారేందుకు రాచమంటి శివ కేశవయాదవ్ మార్గదర్శకం లో హనుమాన్ జిమ్‌లో శిక్షణ పొందుతున్నారు. నూత నంగా శిక్షణ తీసుకుంటున్న వారితో పాటు పతకాలు సాధించిన వెయిట్‌లిఫ్టర్లుంతా పేదరికంలో మగ్గుతున్న వారే.. ఒకరి తండ్రి కెసిపి ఫ్యాక్టరీలో రోజూవారి కూలీ, మరొకరి తండ్రి ఆటో డ్రైవర్, ఇంకొకరి తండ్రి ఇసుక కూలీ, మరొకరి తండ్రి హెయిర్ కట్టర్.. ఇలా కూలీ పనులు చేసుకుంటూ తమ బిడ్డలకు తల్లిదండ్రులు మద్దతుగా నిలవ టంతో.. ఒక పక్క చదువుకుంటూనే వెయిట్ లిఫ్టర్లుగా రాణిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. అయితే వీరి పేదరికం కారణంగా నాణ్యమైన శిక్షణ తీసుకోలేక పోతున్నాడు.

హైమావతి, మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన కందుకూరి హైమావతి రాష్ట్ర స్థాయిలో పోటీలలో వెయిట్ లిఫ్టింగ్ 58కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, ఇంటర్ యూనివర్సిటీ సౌత్‌వెస్టు పోటీలలో మూడో స్థానంలో నిలిచింది. బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న హైమావతి కఠిన సాధన చేస్తూ తదుపరి పోటీలకు సన్నద్ధం అవుతుంది.

రాచమంటి రాకేష్ రణధీర్ యాదవ్, మాచర్ల పట్టణానికి చెందిన రాచమంటి రాకేష్ రణ ధీర్ యాదవ్ జూని యర్, సబ్ జూనియర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 73 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచా డు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రణధీర్ యాదవ్ రాష్ట్ర పోటీలలో పాల్గొనేందుకు శిక్షణ పొందు తున్నాడు.

మంజుల అశోక్, మాచర్ల

స్పాన్సర్లు ముందుకొస్తే..

మరింతగా రాణింపు

జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో రాణిస్తున్న వీరు అంతర్జాతీయ క్రీడా కారులుగా మారాంటే స్పాన్సర్లు ముందుకు రావాలి. క్రీడాకారులకు స్పాన్సర్ల మద్దతుంటే మంచి ఆహారం, ప్రయాణ ఖర్చులు, నాణ్యమైన శిక్షణ లభిస్తుంది. పోటీలలో మెరుగైన పదర్శన చేయటంలో బాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చునని వీరు అంటున్నారు. తమకు స్పాన్సర్లు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలోని పియం శ్రీ ఎపి మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఈనెల 25 నుండి 31 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కొరకు ఓసి, బిసి విద్యార్థులకు కనీస వయస్సు 10 నుండి 12 ఏళ్ళు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు 10 నుండి 14 ఏళ్లు ఉండాలని పేర్కొ న్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తిం పు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి పూర్తయి 6వ తరగతికి ప్రమోషన్‌కు అర్హులై ఉండాలని తెలిపారు. ఏప్రిల్ 20న తమ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారనీ, ప్రవేశ పరీక్షకు కనీస ఉత్తీర్ణత స్థాయి ఓసి, బిసి విద్యార్థులకు 35 మార్కులు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు 30మార్కులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు www.cse.ap.gov.in, www. apms. ap. gov.in వెబ్‌సైట్‌లలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9701030357ను సంప్రదించాలన్నారు.

ప్రిన్సిపల్ రవినాయక్

ఉచిత యోగా శిక్షణకు పేర్లు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి- మాచర్ల : శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్ఫూర్తితో పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవా శ్రమంలో నిర్వహించే ఉచిత యోగా శిక్షణకు పేర్లు నమోదు చేసుకోవాలని సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆదివారం తెలిపారు. మొదటి బ్యాచ్ ఉచిత యోగ, ప్రాణాయామం మరియు మెడిటేషన్ క్లాసులు రోజూ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జరుగు తున్నట్లు తెలిపారు. రెండో బ్యాచ్ మార్చి మొదటి వారంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగలవారు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరములకు 9440006813, 9346162835 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ప్రజాశక్తి
7
గుంటూరు
సోమవారం 24 ఫిబ్రవరి 2025

విచ్చలవిడిగా దొంగోట్లు !

- ఈడుపుగల్లులో ఒకే వ్యక్తికి 42 ఓట్లు
- తాడిగడపలో ఒకరికి 18, మరొకరికి 13 ఓట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఓటర్ల జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తున్నామని చెబుతున్న మాటలు నీటిమూటలవుతున్నాయి. ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతోంది. పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గం కంకిపాడు మండలం ఈడుపుగల్లులో ఒకే వ్యక్తి పేరుతో 42 ఓట్లు, మున్సిపల్ కేంద్రమైన తాడిగడప పట్టణంలో 13 ఓట్లు చేర్చడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే పలు ప్రాంతాల్లో కొందరు పనిగట్టుకుని విచ్చలవిడిగా దొంగ ఓట్లు చేర్చారనే విమర్శలు వస్తున్నాయి. దీని ఆధారంగా పోలింగ్ సమయంలో దొంగ ఓట్లు వేయించాలనే వ్యూహంలో కొందరు ఉన్నట్లు తెలుస్తోంది.

ఓటర్ల జాబితాలో చిత్రాలు

తాడిగడప బాలాజీ నగర్ కనకదుర్గ రెసిడెన్సీ డోర్ నెంబరు 1/16/3 చిరునామాలో రవీంద్రబాబు చందు, తండ్రి రాజారావు చందు పేరుతో ఓటు నమోదైంది. ఓటరు జాబితాలో విద్యార్హతను మారుస్తూ 13 చోట్ల ఓటరుగా నమోదై ఉన్నారు. మూడు చోట్ల ఒకే ఫొటో జత చేశారు. మరోచోట మహిళగా పేర్కొంటూ ఓ మహిళ ఫొటో ఉంచారు. ఇక్కడ "ఇంగ్లీషులో రవీంద్రబాబు శాయన అని, తెలుగులో రజనికుమారి శాయన" అని, తండ్రి పేరును మళ్లీ రవీంద్రబాబు చందు" అని పేర్కొన్నారు. అలాగే ఈడుపుగల్లుకు చెందిన గురజా ప్రకాష్‌రాజు... పోలవరపు, పొట్లూరి, పచ్చిపాల, షాహిక్... ఇలా ఇంటి పేర్లను మార్చుతూ జాబితాలో 42 చోట్ల ఓటు చేర్చారు. ఈడుపుగల్లు గాంధీ నగర్ ప్రాంతంలో షేక్ షరీఫ్ ఓటు నమోదు చేసుకున్నారు. ఆయనకు స్థానికంగా ఓటుతో పాటు గుంటూరులోని ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ పరిధిలోనూ ఓటు నమోదైంది. ఇలా ఆయన పేరుతో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల్లో 18 చోట్ల ఓటు నమోదైంది. షరీఫ్ సోదరి మనిషా షైక్‌కు ఈడుపుగల్లు గాంధీనగర్‌తోపాటు గుంటూరు కొరికపాడు పార్కు ఆర్‌సిఎం అప్పర్ ప్రయిమరీ స్కూల్ వద్ద ఓటు ఉన్నట్లు సందేశాలు వచ్చాయి. ఓటు వేయడానికి గుంటూరు రావాల్సిందిగా వీరిద్దరికి అభ్యర్థి ఆలపాటి రాజాకు చెందిన నేతలు ఫోన్లు చేశారు. దీంతో వారు అవాక్కయ్యారు. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

తాడిగడప చిరునామాలోని రవీంద్రబాబు చందు పేరుతో ఓటర్ల జాబితాలో ఉన్న ఓట్లు



Sno.	Name of The Elector	Name of Father/ Mother/ Husband	Address (Place of Ordinary Residence)	School / College where Teaching / Qualification	DOB/Age as on qualifying Date	Male/ Female /Third gender	EPIC Number of AC (if any)	Photo of The Elector
25	RAVINDRA BABU CHANDU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR,, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	MSC	24/07/1961	M		
26	RAVINDRA BABU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, 1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIG, TADIGADAPA 1-16/3, ౧-౧౬/౩, కనకదుర్గ రెసిడెన్సీ, TADIGADAPA	BSC	24/07/1961	M	xnc1372119	
27	RAVINDRA BABU CHANDU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	MSC	24/07/1961	M		
28	RAVINDRA BABU SAYANA రజని కుమారి శాయన	RAVINDRA BABU CHANDU రవీంద్ర బాబు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	B COM	30/07/1967	F		

ఓటర్ల జాబితాలో చందు పేరుతో ఉన్న ఫొటోలు

ఏం జరిగింది?

ఎంఎల్‌సి ఎన్నికలకు పట్టభద్రుల ఓట్లు పెద్దసంఖ్యలో చేర్చాలని కూటమి ప్రజాప్రతినిధులకు ఆదేశాలందాయి. పార్టీ, ప్రజాప్రతినిధుల కార్యాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి పెద్ద సంఖ్యలో ఓట్లను చేర్చారు. ఈనేపథ్యంలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు నమోదయ్యాయి. అనూకూలమైన వ్యక్తుల పేర్లను పోలింగ్ బూత్‌లు, చిరునామాలు మార్పు చేసి అనేక ప్రాంతాల్లో నమోదు చేశారనే విమర్శలు వస్తున్నాయి.

రోగులతో మాట్లాడుతున్న డాక్టర్ శారద

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన డి3 సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరం రూరల్ గ్రామం బుర్రిపాలెంలో నిర్వహించారు. ప్రముఖ స్త్రీల, షుగర్ వైద్యనిపుణులు డాక్టర్ డి.శారద రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. షుగర్ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వారు పాటించాల్సిన ఆహార నియమాలు, శారీరక వ్యాయామంపై వివరించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు అందుబాటులో ఉన్న హెచ్‌ఎంపివి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి3 సర్వీసెస్ సొసైటీ వాలంటీర్స్, కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సిబ్బంది

ఆదివారమూ ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి దుగ్గిరాల : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని చిలువూరు గ్రామంలో ఆదివారం కూడా పారిశుధ్య పనులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ఎం శరత్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పారిశుధ్య ప్రత్యేకతను తెలియజేశారు. పారిశుధ్యం పాటించకపోతే ఎదురయ్యే అనారోగ్య సమస్యల గురించి ప్రజలకు వివరించారు.

నాలుగు రోజులు కీలకం

ప్రజాశక్తి - తాడేపల్లి : పోలింగ్ సమయం దగ్గర పడింది... నాలుగు రోజులే సమయం ఉంది.. ఈ సమయం చాలా కీలకము.... కృష్ణ గుంటూరు పట్టభద్రులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం అప్రమత్తంగా ఉండాలి. ఆదివారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు ఓటర్లతో మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు బి ప్రభాకర్‌రావు, బుజ్జి పాల్గొన్నారు.

చెదరని 40 ఏళ్ల స్నేహ బంధం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1983-84 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 41 ఏళ్ల స్నేహబంధాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులను నేర్పిన గురువులను స్మరించుకున్నారు. నాడు గురువులు నేర్పిన బోధనలతో నేడు ఉన్నత ఉద్యోగాలతో పాటు వివిధ స్థాయిలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ప్రతి ఏటా నిర్వహించుకునేలా తీర్మానించుకున్నారు. తమతో పాటు గతంలో చదువుకుని తమ నుండి దూరమైన చిన్ననాటి స్నేహితులకు, ఉపాధ్యాయులకు నివాళిలర్పించారు. ఆత్మీయ కలియకలో కంచర్ల శ్రీను, డాక్టర్ సురేష్, బషీర్, శివకుమార్, గోలి శ్రీను, ప్రభుకుమార్, పద్మ, రంగమ్మ, విజయ, మాధవి ముఖ్య భూమిక పోషించారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఝాన్సీలక్ష్మి సంస్మరణ సభ

ప్రజాశక్తి, పెదనందిపాడు:

నల్లమడ రైతు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే గా సేవలందించిన కామ్రేడ్ కొల్లా వెంకయ్య గారి ఏకైక కుమార్తె పోపూరి ఝాన్సీ లక్ష్మి గత సంవత్సరం డిసెంబర్ 27న ఢిల్లీలో మరణించారు. వారి సంతాప సభ ఆదివారం పెదనందిపాడులోని కొల్లా వెంకయ్య మెమోరియల్ గ్రంథాలయం వద్ద నిర్వహించారు. పెదనందిపాడు మండలం వరగాని వాస్తవ్యులు పోపూరి సుబ్బారావుతో ఆమెకు వివాహం జరిగింది. సుబ్బారావు న్యూఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఝాన్సీ లక్ష్మీ కొల్లా వెంకయ్య వామపక్ష భావాలు పునికి పుచ్చుకున్నారు. ఆమె ఢిల్లీలోని ఆంధ్ర వనిత మండలిలో కార్య నిర్వాహక కమిటీ సభ్యురాలుగా, తెలుగు సాహితీ సంస్థలో కార్యవర్గ సభ్యురాలుగా సేవలందించారు. మహిళల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారు. వీరికి ఐదుగురు కుమార్తెలు. ఝాన్సీలక్ష్మి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్రావు తెలిపారు. సంతాపసభలో నల్ల రైతు సం ఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, సిపిఐ ఎంఎల్ నాయకులు కొల్లిపర వెంకటేశ్వరరావు, రైతు నాయకురాలు సింహాద్రీ ఝాన్సీ, సిపిఐ ఎంఎల్ నాయకులు గుర్రం విజయ కుమార్, ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్, ఆళ్ళ సుబ్బారావు, మానవ హక్కుల సంఘం నాయకులు వి ఎస్ కృష్ణ , కొల్లా రాహుల్ సాంకత్యాయన్, కొల్లా రామన్, కొల్లా వెంకయ్య చౌదరి, మన్నవ హరి ప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు.

సంతాప సభలో మాట్లాడుతున్న కొల్లా రాజమోహన్‌రావు

ఘనంగా రోటరీ వ్యవస్థాపక దినోత్సవం

రోటరీ సేవలు మరింత విస్తరిస్తాం: ఈదర శ్రీనివాసరావు

"వీరస్థలి తెనాలి" చిత్రబృందాన్ని సత్కరించిన రోటరీ సభ్యులు

ప్రకాశక్తి-తెనాలిరూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రోటరీ గురించి అవగాహన కల్పించారు. స్థానిక కొత్తపేటలోని రావిసాంబయ్య బాలుర మున్సిపల్ బాలురోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అంత ర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో "వీరస్థలి తెనాలి" సినిమా ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంటరీగా అవార్డు పొందిన సందర్భంగా చిత్రంలోని కళాకారులను సత్కరించి అభినందించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు సామాజిక సేవలతో రోటరీ కార్యకలాపాలను విస్తరిస్తూ తమవంతు సామాజిక బాధ్యతలను పట్టణ ప్రజానీకానికి అందిస్తామని అన్నారు. రోటరీ కార్యదర్శి దేవయజనం మురళీకష్ణ, క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ గుత్త వెంకటరత్నం, డాక్టర్ దూళిపాళ్ల రవీంద్రనాథ్, ఈదర వెంకట పూర్ణచంద్, చేతన్‌రాజ్ కొఠారి, కొల్లి రాజేంద్రప్రసాద్, దర్శి జీవన్‌లత, లక్ష్మీ జగదీశ్వరమ్మ నల్లూరి వెంకటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, సివి నారాయణ, రాంబాబు రోటరీ సభ్యులు, దర్శకులు కనపర్తి రత్నాకర్, రచయిత అయినాల మల్లేశ్వరరావు, నటులు బెల్లం కొండవెంకట్, కనపర్తి మధు, చార్లీ, రావిసాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, ఐతానగర్ ఎన్ఎస్ఎస్ మున్సిపల్ పాఠశాలల ఎన్సిసి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

'బాబా సాహెబ్ - భారత రాజ్యాంగం' పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు

గడప గడపకు బిఆర్ అంబేద్కర్ ఆశయాలను తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో రచించిన ' బాబా సాహెబ్ - భారత రాజ్యాంగం' అనే పుస్తకాన్ని మండలంలోని దొండపాడులో ఉచితంగా పంపిణీ చేశారు. దొండపాడు గ్రామానికి చెందిన కొప్పుల రాజు (సుందర్రావు) ఫిబ్రవరి 9వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మంగళగిరిలోని మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. రాజు వర్ధంతి కార్యక్రమం ఆదివారం దొండపాడులో నిర్వహించారు. ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు రాజు మృతికి నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు రాజు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్-రాజ్యాంగం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న తంబీబాబు

ఎమ్మార్పీఎస్ తాడేపల్లి మండలాధ్యక్షులుగా తంబీ బాబు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

పద్మశ్రీ గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురేష్ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి కె. నాగేశ్వరరావు, బి.భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ తాడేపల్లి మండల అధ్యక్షులుగా వడ్డేశ్వరం తంబిబాబును నియమించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు అద్దేపల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం తాడేపల్లిలోని వారి కార్యాలయంలో తంబీ బాబుకి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇసుకపల్లి అనిల్, వడ్డేశ్వరం ప్రసాద్, ఇసుకపల్లి జోజి బాబు, వడ్డేశ్వరం పున్నయ్య, చిలక శ్రీనివాసరావు,వడ్డేశ్వరం నాగేశ్వరరావు, పినపాటి శ్రీకాంత్, శ్రీహరి, పినపాటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

నల్లమడ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి, పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నల్లమడవాగు ఆధునీకరణకు నిధులను కేటాయిస్తామని ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని నల్లమడ రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం పెదనందిపాడులోని కొల్లా వెంకయ్య మెమోరియల్ లైబ్రరీలో యార్లగడ్డ అంకమ్మ చౌదరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే, రైతులు రోడ్లు ఎక్కటం తప్ప వేరే గత్యంతరం లేదని, సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు, మిర్చి, శనగ, వరి మిగతా వ్యవసాయ పంటల ధరలన్నీ సగానికి పైగా తగ్గిపోయాయనీ, ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కారుమంచి విజయ్ కుమార్, లావు అంకమ్మ చౌదరి, కొల్లానిర్మల, ఈదర భ్రమరాంబ, లావుచౌడేశ్వరి, నాయుడు సుబ్బారావు, దివ్వి ప్రమీల, గోవాడ సత్యనారాయణ, కొల్ల వీర ప్రసాద్ పాల్గొన్నారు.

విశ్రాంత ఎంఆర్ఒ భీమా మాణిక్యారావు మృతి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా రెవెన్యూ శాఖలో 38 సంవత్సరాలకు పైగా వివిధ హోదాలో పనిచేసి, రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకునిగా అనేక సేవలు అందించిన భీమా మాణిక్యరావు(90) శనివారం స్థానిక ఎన్జీవో కాలనీలోని ఆయన స్వగహంలో మృతి చెందారు. ఆయనకు భార్య ధనలక్ష్మి, కుమారుడు నాగేశ్వరరావు ఉన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో పెరిగిన మాణిక్యరావు అవినీతి మచ్చలేని మండల రెవెన్యూ అధికారిగా పేరుతెచ్చుకున్నారు. జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షునిగా విశేష సేవలు అందించారు. ఏపీ ఎన్జీవో నాయకుడిగా అనేక ఉద్యమాలు ముందుండి నడిపించారు. ప్రధానంగా రెవెన్యూ ఉద్యోగులకు 400 సొంత భవనాల సాధించి, వేణుగోపాల్ నగర్ ఎన్జీవోస్ కాలనీ ఏర్పాటు, వేణుగోపాల్ స్వామి ఆలయ నిర్మాణంలోనూ, ఆ ప్రాంత వాసులకు గ్రంథాలయం ఏర్పాటు చేయడంలోనూ విశేషంగా కషి చేశారు. రాష్ట్ర ఎన్జీవో సంఘ మాజీ అధ్యక్షులు బి.సాంబ రెడ్డి, ఇతర విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు అనేకమంది ఆయన భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సిఎం మిర్చి రైతులను మోసం చేశారు

కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకున్న చంద్రబాబు

కేంద్రం ఎప్పుడైనా మిర్చి కొనుగోళ్ళు చేసిందా?

అంబటి రాంబాబు ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చిరైతులను సిఎం చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క క్వింటా కొనుగోలు చేయించలేదన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం రాత్రి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మార్క్ ఫెడ్ నుంచి మిర్చి కొనుగోళ్ళు ఎందుకు చేయడం లేదన్నారు. గతంలో క్వింటాలు రూ.27 వేలు పలికిన మిర్చి ధర ఇప్పుడు రూ.ఏడు వేలకు పడిపోయిందన్నారు. రెండు నెలల నుంచి ధర తగ్గుతున్నా ఇంత వరకు ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోలేదన్నారు. రాష్ట్ర పరిధిలోని మార్క్ ఫైడ్ నుంచి మిర్చి కొనుగోలు చేయకుండా కేంద్రప్రభుత్వం కొంటుందని చెప్పడం కాలయాపన చేయడం తప్ప రైతులకు ఒనగూరే ప్రయోజనం ఏమి ఉండదన్నారు. ధరలు తగ్గుతున్నాయని జనవరిలోనే ఉద్యాన శాఖ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. సిఎం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. జగన్ మిర్చి యార్డుకు వచ్చిన తరువాత కేంద్రంతో సంప్రదింపులు చేశారని కానీ కేంద్రం నుంచి ఇంత వరకు సానుకూల ధోరణి రాలేదన్నారు. కేంద్రం పరిధిలోని నాఫెడ్ ఎప్పుడైనా మిర్చికొనుగోళ్ళు చేసిందా? అని ప్రశ్నించారు. ధర లేక నష్టపోతున్న మిర్చి రైతులతో చర్చించేందుకు మాజీ సిఎం జగన్ వస్తే ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి కేసులు పెడతారా అని ప్రశ్నించారు. సిఎం చంద్రబాబు గుంటూరు, విజయవాడలో అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా మాట్లాడటం లేదా అని ప్రశ్నించారు. ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వచ్చి ఇంజనీరింగ్, మెడికల్ గ్రాడ్యుయేట్లగురించి మాట్లాడటం కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు.

మండలి ఎన్నికల్లో టిడిపి కుతంత్రాలు

ఆలపాటి గెలుపుకోసం ప్రత్యర్థులపై అసత్య ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో సునాసయంగా గెలుస్తామని భావించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. తమకు అనుకూలంగా ఎక్కువ మంది బోగస్ ఓటర్లను చేర్పించిన టిడిపి వర్గీయులు ఎన్నికల తేదీ దగ్గర పడుతుండటంతో గెలుపుకోసం కుట్ర, కుతంత్రాలను అస్త్రాలుగా చేసుకున్నారు. ఓటమి భయంతో ప్రత్యర్థి పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావుపై అబద్దాలతో వండి వార్చిన వార్తలు, కథనాలను ఆలపాటి వర్గం ప్రచారంలో పెడుతోందని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మాజీ సిఎం జగన్ వద్ద వైసిపి నాయకుల సమావేశం జరిగినట్టు ఒక కథనం సృష్టించారు. వాస్తవంగా జగన్ ఆదివారం ఉదయం తాడేపల్లిలో లేరు. ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎటువంటి సమావేశం నిర్వహించలేదని చెబుతున్నారు.

ఆలపాటి ఓటు బ్యాంకు బీటలు వారుతుండగా, బెంబేలెత్తి తన క్యాంపును నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. లక్ష్మణరావు కొద్ది ఏళ్లక్రితం గుంటూరులో అప్పటి సిఎం జగన్‌కు వినతిపత్రాలు ఇచ్చే సందర్భంలో కాగితాలు కిందపడగా వాటిని తీసుకునేందుకు ప్రయత్నించిన నేపథ్యంలో కాళ్లకు నమస్కారం పెట్టినట్టు చిత్రీకరించడాన్ని ఉపాధ్యాయులు తప్పుపడుతున్నారు. పార్టీల కతీతంగా వివిధ వర్గాలు లక్ష్మణరావుకు మద్దతునిస్తున్న తరుణంలో ఓటమి భయంతో టిడిపి నాయకులు సోషల్ మీడియాలో లక్ష్మణరావుపై చేస్తున్న ఈ దుష్ప్రచారాలు తమకు ఉపయోగపడకపోగా మరింతగా నష్టం చేస్తాయని కూటమి నేతలు సైతం వాపోతున్నారు. ఆలపాటివర్గం దిగజారుడు ప్రచారాలు చేస్తున్నా లక్ష్మణరావు హుందా తనంగా తన ప్రచారాన్ని కొనసాగించడం పట్టభద్రులు, సాధారణ మధ్యతరగతి సైతం ప్రశంసిస్తున్నారు. ప్రత్యర్థిని దెబ్బగొట్టడానికి తాము చేస్తున్న ప్రయత్నాలు తమకే నష్టం కలిగిస్తాయని టిడిపి వర్గాల్లోనే చర్చ నడుస్తోంది. మరో వైపు గెలుపుకోసం ఎమ్మెల్యేలను ఎన్నికల ఖర్చు భరించాలని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వత్తిడి తెస్తున్నట్టు టిడిపి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీనిపై కొంతమంది ఎమ్మెల్యేలు అయిష్టంగా ఉన్నారు. అంతేగాక గుంటూరు జిల్లా పరిధిలో

కొంత మంది ఎమ్మెల్యేలు అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చ నీయాంశంగా మారింది. అలాగే అధికార పార్టీ నాయకులు విజయం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను బెదిరిస్తున్నట్టు తెలిసింది. టిడిపి అభ్యర్థి ఆలపాటికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, సచివాలయాల ఉద్యోగుల నుంచి ఇంత వరకు సానుకూల వైఖరి రాలేదు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏవీ నెరవేర్చడం లేదని ఆయా తరగతుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విజయం కోసం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

యోగదా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని శ్రీయోగదా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులకు సైన్సు, గణితంలో క్విజ్ పోటీలు శ్రీ త్యాగరాజ సాంస్కతిక సంఘం సహకారంతో నిర్వహించారు. పిల్లలలోని జ్ఞాపక శక్తితో పాటు ఆలోచనాశక్తి పరిసరాలను గమనించే నైపుణ్యం ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ సెక్రెటరీ డాక్టర్ బి.రాఘవరావు తెలిపారు. మొత్తం 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. రామకష్ణ శారద విద్యాలయా విద్యార్థులు రెండవ స్థానంలోనూ, అరవింద స్కూల్ విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు.

గెలుపొందిన విద్యార్థులు

పాల్గొన్న విద్యార్థులందరికీ ఆలోచన శక్తిని ప్రోత్సహించే విధంగా రూబిక్స్ క్యూబ్‌లు అందించారు.

నిర్మాణాత్మక ప్రతిపక్షపాత్ర పోషిస్తాం

ఎవరు అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడతాం

ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడేందుకు కృషి

ప్రజాశక్తి ప్రతినిధితో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తారని సిట్టింగ్ ఎమ్మెల్సీ,కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. 2007 నుంచి ఇప్పటి వరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలపై శాసన మండలిలో రాజీలేని పోరాటం చేసి ఎన్నో సమస్యలు పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నామని తెలిపారు. ఎవరు సిఎంగా ఉన్నా ప్రజలకు మేలు చేస్తే సమర్థిస్తామని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే వ్యతిరేకిస్తామని వెల్లడించారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చేసిన కృషి?

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కట్టుబడి జివో నెంబరు 117ను వ్యతిరేకించి 3,4,5 తరగతుల విలీనాన్ని వ్యతిరేకించాం. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అండగా నిలిచాం. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు బడి కోసం బస్సు యాత్ర నిర్వహించాం.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించడానికి సుదీర్ఘకాలం పోరాటం చేశాం. మునిసిపల్, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కస్తూరి భా విద్యాలయాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చాం.

డిఎస్సి పోస్టుల భర్తీకి చేసిన పోరాటం?

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి డిఎస్సి ద్వారా నోటిఫికేషన్లు విడుదల చేయాలని శాసన మండలిలో అనేక మార్లు గత ప్రభుత్వంపై వత్తిడి తెచ్చాం. జ్యాబ్ కేలండర్ ఇవ్వాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశాం. ముఖ్యంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ల కోసం 2017 నుంచి 2024 వరకు అప్పటి ప్రభుత్వాలపై మండలిలో చర్చల ద్వారా ఎంతో వత్తిడి తెచ్చాం. దీని ఫలితంగా డిఎస్సి నోటిఫికేషన్ ఒక రాజకీయ ఏజెండాగా ప్రధాన పార్టీలు చేపట్టే విధంగా కృషి చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిఎస్సి ద్వారా 16,340 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి తొలి సంతకం చేశారు. కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుని వెంటనే ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి.

ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన పోరాటాలు?

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల కోసం పిడిఎఫ్ అనేక పోరాటాలు చేస్తోంది. 2022 ఫిబ్రవరి 3న విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిర్వహించిన చారిత్రాత్మక పోరాటంలో పాల్గొన్నాం. ఎన్‌పిఎస్, సిపిఎష్, జిపిఎస్, యుపిఎస్‌లను వ్యతిరేకిస్తూ .జరిగిన ఉద్యమాల్లో పాల్గొని ఒపిఎస్ పునరుద్ధరణ కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాం. మండలిలో కూడా ఈ అంశాలపై చర్చలో పాల్గొని అప్పటి ప్రభుత్వాల తీరును ఎండగట్టాం.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు?

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జరిగిన అనేక పోరాటాల్లో నేరుగా పాల్గొని వారి డిమాండ్ల అమలుకు కృషి చేశాం. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొనడమే కాకుండా నేరుగా శాసన మండలిలో ఆయా వర్కర్ల సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. కాంట్రాక్టు అధ్యాపకులు, 2008 డిఎస్సి, మినిమమ్ టైమ్ స్కేలు ఉపాధ్యాయులు, 1998 డిఎస్సి వారికి మినిమమ్ టైమ్ స్కేల్ డిమాండ్స్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేశాం. వైద్య ఆరోగ్యశాఖలో వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి కృషి చేశాం. అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాలకు మద్దతు ఇచ్చి వారి తరుపున మండలిలో పోరాడాం. 42 రోజుల పాటు జరిగిన సమ్మెకి మద్దతు ఇచ్చాం. అలాగే ఆశా వర్కర్లు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, మునిసిపల్ కార్మికుల తదితర ఉద్యోగ, కార్మిక వర్గాలకు అండగా నిలిచాం. వారి డిమాండ్ల సాధనకు కృషి చేశాం.

రైతాంగ సమస్యలపై పోరాటం?

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాం. అలాగే మండలిలోనూ, జిల్లా పరిషత్, డిఆర్‌సి వేదికలపై కూడా రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాం. ప్రధానంగా రైతులకు ఏటా ఎదురవుతున్న కల్తీ విత్తనాలు, ఎరువుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశాం. కల్తీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాం. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల జారీలో అలసత్వం, 2011 కౌలు రైతు చట్టం రద్దుపై అనేక పోరాటాలు చేశాం. భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సిలు ఇవ్వాలని డిమాండ్ చేసి ఎక్కువ మంది రైతులకు కార్డులు అందేలా కృషి చేశాం.

నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు?

చెంతనే నాగార్జునసాగర్,కృష్ణా నది ఉన్నా ఇప్పటికి తాగు, సాగునీరులేక ఇబ్బంది పడుతున్న ప్రజల తరుపున అనేక ఉద్యమాలు నడిపాం. ప్రధానంగా పల్నాడులో వరికపూడిశెల ప్రాజెక్టు కోసం 20 ఏళ్లుగా ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తున్నాను. గుంటూరు ఛానల్ విస్తరణ,పొడిగింపు ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు,50 గ్రామాలకు తాగు నీరు అందించేందుకు ప్రభుత్వంపై ఇప్పటికి వత్తిడి తెస్తున్నాం. ఎన్‌టిఆర్ జిల్లాలో కిడ్ని బాధితుల సమస్యల పరిష్కారం కోసం ఏ.కొండూరు, గంపలగూడెం మండలంలో పర్యటనలు చేసి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి స్వచ్ఛమైన నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నాం. అలాగే గంపల గూడెం మండలం హైలెవెల్ బ్రిడ్జి నిర్మిం చాలని శాసన మండలిలో పోరాటం చేశాం.

(ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి)